**Publication: Vaartha** **Date: Friday, 6th March, 2015**

**Edition: Hyderabad**

# ఇండియాఫస్ట్ జీవితబీమా ఎండిగా విశాఖి

**హైదరాబాద్, మార్చి 5:** ఇండియాఫస్ట్ జీవితబీమా సంస్థకు కొత్త ఎండిగా ఆర్ఎం విశాఖ నియమితుల య్యారు. బ్యాంకింగ్ ఆర్థికరంగసేవలు బీమా రంగంలో అపార అనుభవం ఉన్న మహిళగా విశాఖకు పేరుంది. అందువల్లనే ఇండియాఫస్ట్‌కు కొత్త ఎండిగా నియమితులయ్యారు. భారత్ మార్కె ట్‌లో ఇండియాపష్ట్ శరవేగంగా వృద్ధి చెందు తోంది. సెప్టెంబరు 30 నాటికి సంస్థ ఆస్తుల విలు వలు 7500కోట్లకుపైబడి ఉన్నట్లు కంపెనీ ప్రకటిం చింది. మొత్తం 2.7మిలియన్లమంది సంస్థ సభ్యు లుగా ఉన్నారు. కంపెనీ ఇటీవలే పాఠశాలకు వెళ్లే విద్యార్థినులకు హ్యాపి ఇండియా కార్యాచరణను ప్రకటించింది. 475 కోట్ల వాటామూలధనంతో ముంబై కేంద్రంగా ఉన్న ఇండియాఫస్ట్ జీవితబీమా సంస్థ దేశంలో ఇటీవల ప్రారంభించిన బీమా సంస్థ ల్లో మొదటిది. భారత్‌లోని రెండు అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకులు ప్రమోట్ చేస్తున్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆంధ్రాబ్యాంకు, యుకె రిస్క్ అండ్ఇన్వెస్ట్‌కంపెనీ లీగడల్ అండ్‌జనరల్ ప్రమోట్ చేస్తున్నాయి. బ్యాంక్ఆఫ్‌బరోడా 44శాతం, ఆంధ్రా బ్యాంకు, 30శాతం, మిగిలిన 26శాతం లీగల్ అండ్ జనరల్ వాటాలు కలిగి ఉన్నాయి. భారత్ లోని వెయ్యినగరాల్లోఉన్నఇండియాఫస్ట్ ఆరువేలకు పైగా బ్యాంకు శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తోంది.

A Joint Venture of Bank of Baroda Legal & General Andhra Bank